# మాతృభూమి



నాతోపాటు మరొకడు పుట్టాడని ఒక్కొక్కసారి అనిపిస్తుంటుంది. ానీ అతను గర్భంలోనే చనిపోయాడని అనిపిస్తుంది. ఈ రహస్యం ాకు వొక్కడొకే తెలుసు అనుకుంటుంటాను. ఎందుకంటే అతన్ని నేను ుక్కడినే చూశాను కాబట్టి. ఇంకా పూర్తిగా రూపుదిద్దుకోని సమయంలోనే ి చిన్ని కనురెప్ప తెరిచి నన్ను చూశాడు, నేనూ అతన్ని అదే స్థితిలో ూశాను. మెదడు ఇతరత్రాలు ఇంకా పూర్తిగా రూపుదిద్దుకొనే ముందు ుంచే మా ఇద్దరి మధ్యా ఏదో చెప్పలేని బంధం ఉందనిపిస్తుంది.

అంటే ఒక మనిషి జీవితం, అది ంత చిన్నదయినా, దాని తాలూకు ివరాలు నా మనోగుహలో నిక్షిప్తమై ాయి. అమ్మకి ఈ సంగతి ఎలా లీదు! అయినా అప్పట్లో ఇది తెలుసు ను మా వెనుకబడిన దేశంలో అంత ంకేతిక పరిజ్ఞానమూ లేదు. అక్కడి ల్లులకి ప్రసవం అయ్యాక పిల్లనో, ల్లాడినో చూసుకోవడమే తెలుసు.

నేను ఈ లోకంలోకి వచ్చే వరకూ ాతో ఉన్న అతనికి రాహుల్ అనే పేరు ెట్టాను. ఇహ ఇక్కడ ఉన్నంత కాలం తని జ్ఞాపకాలతో అతని కోసం వెదుకు ాడే ధైర్యం చేస్తాను. అసలు అందుకే ేమో నేనే ముందు ఈ లోకంలోకి చ్చింది.

నా బాల్యం తొలిరోజుల్లో ఎంతో దిగు ుగా ఉండే వాడినట అలాగని చెప్పారు. ా రెండో ఏట మేం కెనడా వెళ్ళాం, నా ాతృదేశం నేలంతా మంచుతో నిండి ుంది. సహృదయులయిన నా దేశ ్రజలు, చల్లని మనసున్న తెల్లవారితో ులిసి ఉన్నారు. అప్పటికి ఇంకా చిన్నా రిని గనుక నాకూ అంతగా ఏమీ తెలీ వనుకోండి.

కానీ చిన్నారులు 'టెలీవదిక్' అంటుం టారు. తల్లిదండ్రులు ఏమనుకుంటు న్నారో గ్రహించుకోగలరు. గుండెదడ, వెన్నునొప్పి, మెడ పట్టేయడం ఇలాంటి వన్నీ తల్లికి ఉందీ లేనిదీ చేతిలోనో కడుపులోనో బిడ్డ గ్రహించగలదు.

మేం చివరగా టొరాంటోలో స్థిర పడ్డాం. అక్కడ అందరికీ ఎంతో వోపిక, మరెంతో సహనం. అమ్మానాన్న వో కంపెనీలో కార్మికులుగా పని చేస్తుండే వారు. రోజూ పన్నెండుగంటలు పని కాలం. కేవలం మూడు గంటలే నిద్ర. నాకు బొత్తిగా అర్థంగానిదీ, భయమేసేదీ ఈ విషయమే. టి.వీలో చూపించేది అందుకు పూర్తిగా విరుద్ధం. ఐదింటికి పని అయి ఇళ్ళకు వెళ్ళేవారని, సాయం త్రాలు పిల్లలతో షికారుగా పార్కులకీ,

## మూలం: రాయ్‌దేవానంద్
## స్వీయానువాదం: టి.లలితా ప్రసాద్

పిక్నిక్‌లకీ వెళ్లే అధికారుల జీవన శైలినే చూపుతారు. వాళ్ళంతా ఎంతో ప్రేమ గానూ ఉంటారు. కానీ అమ్మా నాన్న అలా ఎప్పుడూ తిట్టుకుంటూ కొట్టుకుం టూంటారే. ఏమీ అర్థం గావడం లేదు. వీళ్లు చేసుకున్న పాపమేమిటి? నా స్నేహి తులకీ నాకూ ఎంతో తేడా ఉంది. ఈ తే డాలు తొలగించే సమాధానాలు కొంత మేర తెలుసు. ఎందుకంటే ఈ వర్థమాన దేశాల చీకటి బతుకుల భారం ఇంకా అంతగా లేకపోవడమే కారణంగావచ్చు. నా జన్మభూమి ఎలా ఏర్పడింది. చరిత్ర గురించీ పూర్తిగా తెలుసుకో లేదు. ఆసక్తి అంతగా లేదు. కానీ నా స్నేహితుల వల్ల కెనడా, బ్రిటన్‌ల గురించీ తెలుసుకోగ ల్గాను.

నా క్లాస్‌రూమ్ వాటన్నింటికీ ఎంతో అతీతం. ఆ చిన్న గదిలో ఉన్న మాకు ఎవరు ఎలాంటి వారు, ఎక్కడినుంచి వచ్చారు, తల్లిదండ్రులు ఏం చేస్తుంటార నేవి బొత్తిగా అర్థం లేనివి. అక్కడ జాతి వైషమ్యాలు లేవు. కేవలం అంకెలదే రాజ్యం. లెక్కల్లో నాదే పైచేయి. అం దుకే నేను చెప్పినదానికే తలలూపుతారు క్లాసులో అందరూ. నా మాటే శాసనం.

క్లాస్‌రూమ్ ఎలాంటి విభేదాలకీ తావీ యని కోర్టు. కానీ ప్లేగ్రౌండ్ మాత్రం చిన్నపాటి యుద్ధభూమి. చక్కగా పాలిష్ చేసిన షూతో స్కూల్‌కి వెళ్ళినా, అలాగే తిరిగి రావడం నా వల్ల అయ్యేది కాదు. ఆట సమయంలో ఆటల పోటీగాకుండా ప్రతివారు వారి వారి అల్లరిని కొంత రాక్షసత్వాన్ని విచిత్రంగా ప్రదర్శించే వాళ్ళు. పరిగెడుతోంటే కాలు అడ్డుపెట్టి పడేసేవారు, తోసేవాళ్ళు, చొక్కాలాగే వాళ్ళూ ఇలా రకరాలుగా పిచ్చిపిచ్చిగా ఆడేవాళ్లం. ఈ గందరగోళంలో షూ



సంగతి గుర్తొచ్చేది గాదు. ఒక్కోసారి జుట్టంతా పీకేవాళ్ళు, టై, బెల్టు లాగి గిరా టేసేవారు. ఏదో వేరే లోకంలోంచి వచ్చిన వారిలా ఉండేది. సరే పిల్లలు అంతా ఇదే తీరు! నేను నల్లవాడిని గనుకనే వాళ్ళు అలా ప్రవర్తిస్తున్నారనేది తెలుసుకోడానికి నాకు కొంత కాలం పట్టింది. నల్లవాడిని కావడం నా జీవితానికి భగవంతుడు వేసిన శిక్షా? వాళ్ళలానే నేనూ నడుస్తున్నాను, చదువుతున్నాను, పాడుతున్నానుగదా! పోనీ, నాభాషలోను పలికే తీరులోనూ లోపం ఇప్పుడులేదే, వీరందరి కోసం ఎంతో కష్టపడి ఆ ఇబ్బందుల్ని దాటాను. మరి నన్నెందుకు దూరం చేస్తున్నట్టు?

ఈ అనుమానాలకి నాలో రాహుల్ జ్ఞాపకాలే కారణం. రాహుల్ మాతృగర్భంలో బతికినన్నాళ్ళూ గోధుమరంగుతో ఉన్నాడు. అవును అదే నిజమని పిస్తోంది.



**నా తల్లిదండ్రులు నాకోసం కష్టపడటం గ్రహించడంతో ఆ కలలన్నీ కల్లలేనని, అసలు అలాంటి కలలు నేను కలగనడం లేదనే చిత్రమైన భావాలు... అందులో రాహుల్ తాలూకు జ్ఞాపకాలూ అన్నీ చక్కని కవితలుగా వచ్చేవి.**

ఆ రోజుల్లో రాత్రిళ్ళు కలలన్నీ ఒకేలా ఉండేవి. నన్ను కన్న అసలు తల్లిదండ్రులు ఎంతో ధనికులనీ, ఇన్నాళ్ళూ నాకోసం వెతుకుతూ ఇక్కడ స్థిరపడ్డారనీ ఇలా ఏవో వాస్తవాలకి దగ్గరగా ఉన్నట్టూ కలలు...!

పెద్దవాడినయ్యేకొద్దీ నా తల్లిదండ్రులు నాకోసం కష్టపడటం గ్రహించడంతో ఆ కలలన్నీ కల్లలేనని, అసలు అలాంటి కలలు నేను కలగనడం లేదనే చిత్రమైన భావాలు... అందులో రాహుల్ తాలూకు జ్ఞాపకాలూ అన్నీ చక్కని కవితలుగా వచ్చేవి. ఆశ్చర్యం... నిజంగా గొప్ప కవిలా అద్భుతగీతాలు విరిసేవి. నల్లని నా రూపంలో అమ్మాయిలు అందాన్ని గ్రహించారు. కొత్త మెరుపు!

నా నల్లని ఛాయ, తక్కువ కులానికి చెందినవాడినవడం మొదలైనవి నలుగురిలో తిరగడానికీ, అమ్మాయిలు నాలో మెరుపు గుర్తించడానికీ సంవత్సరాలు ఆలస్యమైంది. కానీ నేను తెల్లవారి అమ్మాయిని కలవడానికి రాహుల్ ఇచ్చిన శక్తే పనిచేసింది. 'నిజమైన అందం నలుపులోనే వ్యక్తం అవుతుంద'ని నాతో, పోనీ నాలో దాగిన రాహుల్ గతంలోను హెచ్చరించాడు!

అతడు తిరిగి వచ్చాడని అనిపిస్తోంది. కానీ కల్వ లేదు. నా ఈ లోకంలో అతన్ని గుర్తించే స్థితిలో ఉన్నాడో లేదో! జన్మభూమి అంటే సుదూరాన్నుందనే అంటారు మా వాళ్ళు. అక్కడ నుంచీ వచ్చినవాళ్ళు. నేను క్లాస్‌లోకి అడుగుపెట్టగానే డ్రస్, భాషనీ సరిచేసుకుంటారు. ఎందుకంటే తెల్లవారితో తిరుగుతున్నాననే భయంతో. ఒక్కోసారి తెల్లవారు నన్ను చూసి తమ పరిసరాల్ని గమనించుకుంటారు. ఎందుకంటే నల్లజాతి వాడిగా కనిపిస్తున్నందుకు. కానీ నా జన్మసంబంధాలు ఈ రెంటికీ చెందినవి కావు.

సుదూర తీరంలో నా జన్మస్థలాన్ని గురించీ ఆలోచిస్తే ఇంకా ఆకారాన్ని రూపు దిద్దుకొంటున్న ఆకారం చిన్ని కన్నులు కొంచెంగా తెరిచి పరిసరాల్ని చూస్తున్నట్టే వుంటుంది. నిస్తేజంగా ఉన్నట్టే తోస్తుంది. నా బుజ్జి పాదాలు ఈ లోకంలోకి నెట్టుకుంటూ వచ్చేశాయి గనక ఇక ఆ కన్నులు కాంతి విహీనంగా నిర్జీవంగానే కనపడతాయి.




## స్వాగతం

### భాష ఏదైనా సహాయంచేశారు

ఒకసారి నేను స్వంత పని మీద చింతూరు వెళ్ళాను. పని ముగించుకునేప్పటికి రాత్రి పది గంటలు దాటింది. ఆ సమయంలో బస్సులు లేనందున చట్టి వరకు వెళితే ఏమైనా దొరకవచ్చు అనే ఆలోచనతో ఆటోలో అక్కడికి వెళ్ళాను. అక్కడినుంచి భద్రాచలం వెళ్ళాలనే తొందరలో అటుకేసి వెళుతున్న లారీ ఎక్కాను. అప్పుడు రాత్రి పన్నెండున్నర గంటలు అయింది. దట్టమైన అడవి ఆ చీకటిలో ప్రయాణం భయంకరంగా ఉంది. ఒక కల్వర్టు దగ్గరకు రాగానే లారీ స్లో అయింది. టైరు బరస్ట్ అయిందనుకున్నాం. కానీ కోయవాళ్ళు బాణంతో టైరుని కొట్టి ఆపారని అర్థం అయింది. పదిమంది కోయలు బాణాలతో, వేటకొడవళ్ళతో లారీని చుట్టుముట్టారు. కోయభాషలో అరుస్తూ కేబిన్‌లోకి ఎక్కటానికి ప్రయత్నిస్తున్నారు. ఎందుకు ఈ రాత్రి పూట లారీ ఎక్కానురా! అని భయంతో అల్లాడిపోయాను. ఇంతలో మా లారీ వెనక ఒరిస్సా నుండి కూలీలను ఎక్కించుకుని వస్తున్న లారీ వచ్చి ఆగింది. ఆ లారీలో ఉన్నవారు పరిస్థితి గమనించి మూకుమ్మడిగా దిగి కోయలను వెంటాడినారు. ఆ చీకటిలో కోయలు జారుకున్నారు. ఇదంతా పది నిమిషాల్లో జరిగింది. భాష ఏదైనా కృతజ్ఞతాభావం వొక్కటే అన్నట్లుగా ఒరిస్సా కూలీలకు లారీలో ఉన్న అందరం చేతులెత్తి నమస్కరించాం. ఆనాటి సంఘటన నా జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేకపోతున్నాను. ఇప్పటికీ ఏదైనా అడవి మార్గంలో వెళుతుంటే ఆ నాటి సంఘటన గుర్తొచ్చి భయంతో ఒళ్ళు జలదరిస్తుంది.



వెంకటేశ్వరరావు

– లగడపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మంజిల్లా

### మిత్రుని స్ఫూర్తితో జీవనభృతి

ఎనిమిది సంవత్సరాల క్రితం నేను ఏ పనీలేకుండా తిరిగేవాణ్ణి. అప్పుడు నా స్నేహితుడు రావుట్ల జనార్ధన్ చిమన్‌పల్లి అనే గ్రామంలో ప్రైవేటు పాఠశాల నడుపుతున్నాడు. మేం ఇద్దరం ఒకసారి కల్సినప్పుడు నాకు పనిదొరకడం లేదనే విషయాన్ని గ్రహించి అతనితో పాటు వాళ్ళ వూరెళ్ళడానికి నన్ను ఒప్పించాడు. స్నేహితుని మాట కాదనలేక ప్రైవేట్ పాఠశాలలో చదువు చెప్పడానికి అతని వెంట వెళ్ళాను. కానీ అక్కడికి వెళ్ళాక ఒక డాక్టర్ వద్ద కాంపౌండరుగా చేరాను. ఆరు సంవత్సరాల పాటు పనిచేసి ఇప్పుడు మా స్వగ్రామంలోనే పి.యం.పి డాక్టర్‌గా ప్రాక్టీసు ప్రారంభించాను. ఈనాడు నా కాళ్ళపై నేను నిలబడడానికి ఆ స్నేహితుని అండదండలే కారణం. నాకింతట స్ఫూర్తినందించిన ఆ స్నేహితుడిని ఎప్పటికీ మరవలేను.



రమేష్

– వి.రమేశ్,
గడ్కోల్, నిజామాబాద్ జిల్లా

### మార్గం చూపిన వృత్తివిద్య

మా అమ్మానాన్నలకు మేం నలుగురం కూతుళ్ళం. మమ్మల్ని పెద్ద చదువులు ఏమీ చదివించలేదు. అందరం పదవ తరగతి కంటే ఎక్కువ చదువుకోలేదు. కానీ మా తల్లిదండ్రులు టైలర్స్ కావడం వల్ల మేం కూడా కుట్టు పని నేర్చుకున్నాం. మా నలుగురికి పెళ్ళిళ్ళయ్యాయి. పిల్లలు కూడా. మేం నలుగురం ఇప్పుడు టైలర్ పనే చేస్తున్నాం. దాంతో మా ఇల్లు ఓ టైలర్ కంపెనీని తలపిస్తుంది. మాకొచ్చిన ఈ పని వల్ల మా కుటుంబాలన్నింటికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బంది లేదు. మా కుటుంబంలోని వారికి మేం చేదోడువాదోడుగా వుంటున్నాం. మాకు ఈ వృత్తివిద్య నేర్పించి ఈనాడు మేం ఈస్థాయిలో వుండటానికి కారణం మా అమ్మానాన్నలే. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకి విద్య, ఉద్యోగమే ప్రధానమని తలచడం పొరపాటని నా అభిప్రాయం. ఏదైనా వృత్తివిద్యలో ప్రోత్సాహం కల్పించి ఆనందకర జీవితాన్ని ఇవ్వడం ముఖ్యమని గ్రహించాలి.



ఆదిలక్ష్మి

– ఎం.ఆదిలక్ష్మి,
ఇల్లూరు, కడప జిల్లా